




# కరపత్రం

SINCE 2014

గురువారం జూలై 31 2025 సంపుటి :0 సంచిక :286 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# రహస్య టన్నెల్‌ను మూసేశారు..

## పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టారు..!

- పహల్గాం ఉగ్ర దాడి ముష్కరులను ) 'ఆపరేషన్ మహాదేవ్' ద్వారా హతమార్చామని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా మంగళవారం లోక్‌సభలో ప్రకటించిన విషయం తెలిసిందే.
- ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా ఈవిషయాన్ని ఆయన ధ్రువీకరించారు.



2లో



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40కోట్ల విలువైన గంజాయి పట్టివేత



హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40 కోట్ల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద 40 కిలోల గంజాయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆమెను అదుపులోకి తీసుకొని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి భారత్‌లోని వివిధ ప్రాంతాలకు నేరుగా విమాన సర్వీసులున్నా.. అనుమానం రాకుండా ఉండేందుకు ఆమె బ్యాంకాక్ నుంచి దుబాయ్ మీదుగా భారత్‌కు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.




రాష్ట్రంలో పార్టీ నిర్మాణం. కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహణ. బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో చేపట్టాల్సిన పోరాటం, కార్యాచరణ. సమావేశ వ్యవధి: దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం కొనసాగింది.

పాదయాత్ర కొనసాగింపు: ఈనెల 31 (జూలై) నుంచి వచ్చే నెల 4 (ఆగస్టు) వరకు పాదయాత్ర యథావిధిగా నిర్వహించాలని నిర్ణయించారు.

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నరపాటు ఈ సమావేశం కొనసాగింది. ఈనెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు.ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొననున్నారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వనున్నారు. ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీ పర్యటన అనంతరం కాంగ్రెస్ పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.



## గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

### హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు

గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది.

2లో..

## తిరుమలలో శ్రీవాణి టికెట్లపై దర్శనం..

# ఏ రోజుకు ఆ రోజే



తిరుమల: శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తితిదే మార్పులు చేసింది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి తితిదే వీలు కల్పించనుంది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు.. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

2లో..

# రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

## సవాళ్లు కాదు..యూరియా సరఫరా తెలుసుకోండి

## రామచంద్రరావుకు మంత్రి తుమ్మల హితవు

రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరి మారడం లేదని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడు తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియ కుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు.

2లో



## బీసీ రిజర్వేషన్లపై భాజపా, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: వినోద్ కుమార్



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో భాజపా, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని భారత రాష్ట్ర సమితి మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు.

2లో..

## 'ఆ అంశంపై క్లారిటీ ఇస్తున్నాను' : అమిత్ షా



ఆపరేషన్ సిందూర్ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ప్రధాని మోదీ పాల్గొనకపోవడాన్ని విపక్షాలు ప్రశ్నించాయి. ప్రధాని హాజరుకాకపోవడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారు. ఈ క్రమంలో అమిత్ షా ప్రసంగిస్తుండగా.. విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

2లో..

# చదువుల తల్లికి చేయూత

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాత ఆగిర్యాల విద్యార్థి నవ్యకీర్తి కి అంజన్న ఆర్థిక సహాయం**



**కరపత్రం ప్రతినిధి జులై/30/ షాద్ నగర్**
కొందుర్గ్ మండలం పాత ఆగిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమార్తె నవ్య కీర్తి ఇంటర్మీడియట్లో 993 మార్కులు సాధించింది, ఇంజనీరింగ్ సీటు హైదరాబాదులోని ప్రైవేట్ కళాశాలలో రావడం జరిగింది. స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న అంజన్న) మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నవ్య కీర్తికి మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ద్వారా విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మారుమూల పల్లెలోని పిల్లలు కూడా విద్యలో అద్భుతంగా రాణిస్తున్నారని జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అబ్దుల్ కలాం, యాదగిరి, భిక్షపతి తదితరులు ఉన్నారు.

## అధైర్య పడొద్దు నేనున్నానంటూ కార్యకర్తలకు మురళి కృష్ణ యాదవ్ భరోసా

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన టి ఆర్ఎస్ కార్యకర్తలకు. మురళీకృష్ణ యాదవ్ పరామర్శ**



**కరపత్రం ప్రతినిధి 30/షాద్ నగర్**
జిల్లేడు చౌదరిగూడ మండలం వనంపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు చెన్నయ్య, స్వామి. ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ యాదవ్. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని కలుసుకొని పరామర్శించారు. అనంతరం వారు వైద్యులతో మాట్లాడుతూ వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. క్షతగాత్రులకు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఇబ్బంది ఉన్న తనకు తెలియజేయాలని అన్ని విధాలుగా ప్రతి కార్యకర్త కష్టాల్లో అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక నాయకులు మాల మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**



**కరపత్రం ప్రతినిధి పరిగి**
పరిగి నియోజకవర్గంలో ఈ రోజు సాయంత్రం పరిగి మండలం రంగాపూర్ గ్రామం నుండి పరిగి పట్టణం వరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,జిల్లాకు చెందిన ఇంచార్జ్ మంత్రులు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలురాష్ట్రస్థాయి ముఖ్య నేతలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొంటారు.కావున పరిగి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు. ఐ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.
ఆధార్ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటా..

## పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు కంటె కేశవ్ గౌడ్..

**అశ్వారావుపేట జులై 30 కరపత్రం ప్రతినిధి**




ఆధార్ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ అన్నారు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం ఉయ్యాల బాడవులో వివిధ పార్టీల నుంచి కొంతమంది ఆధార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కేశవ్ గౌడ్ మాట్లాడుతూ రానున్న జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ఆధార్ పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఆధారపార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను ఆయన ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలో ఇంచార్జ్ అల్లం వెంకటేశ్వర్లు . ఇన్చార్జ్.రమాదేవి.అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్. ముత్తయ్య దొర.ములకాలపల్లి. జడ్ పి టి సి అభ్యర్థి. నాగేశ్వరరావు నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'ఆ అంశంపై క్లారిటీ ఇస్తున్నాను' : అమిత్ షా

మొదటిపేజీ తరువాయి
ఆపరేషన్ సిందూర్పై చర్చ సందర్భంగా హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రసంగించేందుకు నిలబడగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీనిపై ప్రధాని మోదీ సభలో మాట్లాడాలని.. పీఎం, పీఎం అంటూ నినాదాలు చేశాయి. అయితే, ప్రధాని తన కార్యాలయంలోనే ఉన్నారని, ఈ వ్యవహారంపై అన్ని విషయాలు తనతో చెప్పారని అమిత్ షా సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన విపక్ష నేత మల్లికార్జున ఖర్గే.. ప్రధాని హాజరు కాకపోవడాన్ని ఆయన అడిగారు.

ప్రధాని గురించి అడిగే వారి బాధలను తాను అర్థం చేసుకోగలనని.. ప్రధాని మోదీ ఆఫీసులోనే ఉన్నారని అమిత్ షా వెల్లడించారు. తాను అన్ని విషయాలపై మాట్లాడి, క్లారిటీ ఇస్తున్నప్పుడు ప్రధాని నుంచి ఎందుకు వినాలనుకుంటున్నారని ప్రశ్నించారు. 'నాతో డీల్ చేయండి.. పీఎం వస్తే ఇంకా ఇబ్బంది అవుతుంది' అని వ్యాఖ్యానించారు.

## 'దేశ ప్రయోజనాలు కాపాడుకుంటాం'.. ట్రంప్ సుంకాల ప్రకటనపై భారత్



భారత్పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. పెనాల్టీతో కలిపి ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. దీనిపై భారత్ స్పందించింది. ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేదానిపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపింది. ఈ వ్యవహారంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.
"ద్వైపాక్షిక వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను గమనించాం. సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నాం. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. బ్రిటన్తో ఇటీవల కుదుర్చుకున్న 'ఎఫ్టీఏ' సహా ఇతరత్రా వాణిజ్య ఒప్పందాల మాదిరిగానే.. ఈ వ్యవహారంలోనూ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది.
అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందని అంతకుముందు ట్రంప్ ఆరోపించారు. "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలోనే వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులు, చమురు కొనుగోలు చేస్తోంది. అందుకే 25 శాతం సుంకాలు, అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ప్రకటించారు.

## 127 ఏళ్ల అనంతరం.. భారత్కు బుద్ధుడి పవిత్ర అవశేషాలు



బ్రిటిష్ హయాంలో భారత్ నుంచి తరలిపోయిన బుద్ధుని పవిత్ర అవశేషాలను .. 127 ఏళ్ల తర్వాత స్వదేశానికి తిరిగి తీసుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దేశ సాంస్కృతిక వారసత్వానికి సంతోషకరమైన రోజుగా పేర్కొన్నారు. 1898లో ఉత్తర్ప్రదేశ్లోని పిపర్హవా ప్రాంతంలో చేపట్టిన తవ్వకాల్లో బయటపడిన ఆ పవిత్ర అవశేషాలను.. వలస పాలన సమయంలో మన దేశం నుంచి తరలించారని గుర్తుచేశారు.
"బుద్ధుని పవిత్ర 'పిపర్హవా' అవశేషాలు 127 ఏళ్ల తర్వాత తిరిగి భారత్కు తీసుకురావడం దేశవాసులందరికీ ఎంతో గర్వకారణం. బుద్ధుడు, ఆయన బోధనలతో దేశానికి ఉన్న అనుబంధాన్ని ఈ పవిత్ర అవశేషాలు చాటిచెబుతున్నాయి. అదేవిధంగా అద్భుతమైన సంస్కృతిని పరిరక్షించడం పట్ల మన నిబద్ధతను చాటుతున్నాయి. ఈ అవశేషాలు 1898లో వెలుగులోకి వచ్చాయి. కానీ.. వలసపాలనలో భారత్ నుంచి వేరే ప్రాంతానికి తరలించారు. ఈ ఏడాది ప్రారంభంలో ఓ అంతర్జాతీయ వేలంలో అవి కనిపించాయి. దీంతో వాటిని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఇందులో భాగమైన వారందరికి అభినందనలు" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.
పిపర్హవా ప్రాజెక్టు వెబ్సైట్ వివరాల ప్రకారం.. 1898లో యూపీలో భారత్–నేపాల్ సరిహద్దు సమీపంలోని పిపర్హవాలో ఓ పురాతన బౌద్ధ స్తూపం తవ్వకాల సమయంలో పెద్ద రాతిపెట్టెలో కొన్ని అవశేషాలు బయటపడ్డాయి. ఇందులో గౌతమ బుద్ధునికి చెందినవిగా భావిస్తున్న అస్థి అవశేషాలు, పేటికలు, బంగారు ఆభరణాలు, రత్నాల వంటివి ఉన్నాయి. బౌద్ధులకు పంపిణీ చేసేందుకుగానూ.. ఆ పవిత్ర అస్థి అవశేషాలను సియామ్ (ప్రస్తుత థాయ్లాండ్) రాజుకు అప్పగించినట్లు వెబ్సైట్ చెబుతోంది. అప్పట్లో అవశేషాలను ఉంచిన ఆ పెద్ద రాతి పెట్టె ప్రస్తుతం కోల్కతాలోని ఇండియన్ మ్యూజియంలో ఉంది.

# రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

మొదటిపేజీ తరువాయి
ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటు-న్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు- తుమ్మల పేర్కొన్నారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని సూచన చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల
నాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024–25 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం స్లపై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

## తిరుమలలో శ్రీవాణి టికెట్లపై దర్శనం.. ఏ రోజుకు ఆ రోజే


మొదటిపేజీ తరువాయి
నవంబర్ 1వ తేదీ నుంచి తితిదే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనుంది.శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని తితిదే అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్లైన్లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని తితిదే అధికారులు తెలిపారు.

## గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

మొదటిపేజీ తరువాయి
దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి
అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

## బీసీ రిజర్వేషన్లపై భాజపా, కాంగ్రెస్కు చిత్తశుద్ధి లేదు: వినోద్ కుమార్

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో భాజపా, కాంగ్రెస్కు చిత్తశుద్ధి లేదని భారత రాష్ట్ర సమితి మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ప్రధాని మోదీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అనుకుంటే గంటలోపు బిల్లుకు ఆమోదం లభిస్తుందని పేర్కొన్నారు. శాసనసభ, మండలి బిల్లు ఆమోదించిన అంశంపైనే ఆర్డినెన్స్ సాధ్యం కాదని.. కాంగ్రెస్, భాజపాలు బీసీలను ఎందుకు మోసం చేస్తున్నాయని ప్రశ్నించారు.
ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, చట్టసవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేరిస్తేనే న్యాయపరమైన రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ లోక్ సభలో ప్రైవేట్ బిల్లు పెట్టొచ్చు కదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ అడగరు, మోదీ చేయరు, అన్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 243Dలోని C క్లాజ్కు సవరణ చేసినా కూడా బీసీ రిజర్వేషన్లు సాధ్యమవుతుందని వినోద్ తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉండి ధర్నాలు అంటూ డ్రామాలు చేయాల్సిన అవసరం లేదని, రాహుల్ గాంధీతో కలిసి వెళ్లి మోదీని అడగాలని సీఎం రేవంత్కు సూచించారు. భాజపాకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ హయాంలో ఆమోదించిన, రేవంత్ రెడ్డి హయాంలో ఆమోదించిన బిల్లులను తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విసుగు వచ్చింది

## - కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విసుగు వచ్చిదని,బిజెపి, కాంగ్రెస్ కలిసి రైతులకు యూరియ అందిచడం లో మోసం చేస్తున్నారని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.

మంగళవారం ఇబ్రహింపట్నం మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డకు పెళ్లయితే తల్లిదండ్రులకు కష్టం కాకుండా ప్రారంభించినటువంటి కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఇప్పటికీ అదే లక్ష రూపాయలు అందజేస్తున్నారని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వట్లేదని**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**పేర్కొన్నరు.**

గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు వచ్చి 10 సంవత్సరాలలో రాని కష్టం ఈ 20 నెలలో వచ్చిందని ఆఖరికి యూరియా కూడా సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయ లేకపోతున్నారన్నారు.

పాసుబుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని యూరియా కొనాలంటే ముందు జింక్ కొనాలని కండిషన్ లు పెడుతున్నారని, సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోకుండా వీళ్ళని కష్టపెడుతున్నారని, గడిచిన పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ గారి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉండలేదన్నారు.

ఒక యూరియా బస్తా కోసం పొద్దున నుండి సాయంత్రం వరకు వేచి చూస్తే అక్కడ పొలంలో ఎవరు పని చేయాలని ఇక్కడ సమయం వృధా చేసుకొని అక్కడ డబ్బులు చెల్లించి పొలంలో వేరే వాళ్లతో పని చేయించాల్సిన కాలం వచ్చిందన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు యూరియా ఇస్తున్నామని ఇక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ ప్రభుత్వం ఇవ్వట్లేదని ఒకరి మీద ఒకరు కాలం గడుపుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ,రైతులపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొంచెం కూడా ధ్యాస లేదని రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నాయని అన్నారు.

బిఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలలోఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని కరెంటు మోటర్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నా అడిగే నాథుడు లేరన్నారు.

**కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై 100% శాతం ప్రజలు తిరగబడతారన్నారు.**

మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మూడు నెలల ముందే రైతులకు కావాల్సినటువంటి యూరియా అందుబాటులో ఉంచేవారని, కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఉన్నటువంటి నాలుగు లక్షల స్క్వేర్ ఫీట్ గోడౌన్స్ ని కెసిఆర్ గడిచిన పదేళ్ల కాలంలో 24 లక్షల స్క్వేర్ ఫీట్ల గోడౌన్స్ గా చేశారని, అది రైతుల పట్ల కేసీఆర్ కి ఉన్న బాధ్యత అని అన్నారు. నీళ్లు, కరెంట్, ఎరువులు రైతుబంధు లాంటి పథకాలు ప్రారంభించి పెడితే వీళ్ళకు సరిగ్గా నడపడం కూడా చేతకావట్లేదని దుయ్యబట్టారు.వచ్చే సాగు కోసమైనా యూరియా ఇతర వ్యవసాయ అవసరాలకు సంబంధించినటువంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇస్తానన్న 4 వేల పెన్షన్ ఇవ్వట్లేదని, తులం బంగారం ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారని దానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి , కంఠం రమేష్ , నోముల లక్ష్మారెడ్డి , ఏలేటి చిన్నారెడ్డి , జెడి సుమన్ , నేమూరి సత్యనారాయణ ,బద్దం గోపి, గోపిడి లక్పతిరెడ్డి,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ నియోజకవర్గం కండ్లకోయలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు సమీపంలోని బహిరంగ ప్రదేశంలో మృతదేహం ఉందని స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సుమారు 45-50 ఏళ్ల వయస్సు గల పురుషుడు మృతిచెందినట్టు మేడ్చల్ పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

## హకీంపేట్ లో అథ్లెటిక్స్ పోటీలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపల్ లో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అండర్ 8, 10, 12, 14, 16, 18, 20, బాల, బాలికలకు నిర్వాహించడం జరిగిందని కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. 500 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ నియోజకవర్గం శామీర్ పేట్ మెడిసిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లబించింది. అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఈ వైధ్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. సుమారు 183 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులను పంపిణీ చేశారు. చెవి, కన్ను, బీపీ, కిడ్నీ, తదితర సంబందించిన వాటిపై వైద్యులు వైద్య పరీక్షలు చేశారు.

## ఆగస్టు నెలలో తిరుమలలో విశేష పర్వదినాలు

ఆగస్టు నెలలో తిరుమలలో విశేష పర్వదినాలు జరగనున్నాయని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. ఆగస్టు 2న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి. 4న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరగనుంది. 5న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు ప్రారంభమై 7న సమాప్తి కానున్నాయి. 8న తిరు నక్షత్రం, 9న శ్రావణ పౌర్ణమి గరుడసేవ, 10న శ్రీ మలయప్ప స్వామి వారు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేయడం, 16న గోకులాష్టమి ఆస్థానం, 17న తిరుమల శ్రీవారి సన్నిధి నశిక్యోత్సవం, 25న బలరామ జయంతి, వరాహ జయంతితో పర్వదినాలు ముగియనున్నాయి.

## వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కమిటీ (ఆత్మ) చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి

- రైతుల బాగోగుల గురించి సంబంధం ఉన్న అత్యంత కీలకమైన రంగం ఆత్మ కమిటీ
- ఆత్మ కమిటీ నూతన భవన నిర్మాణానికి రూపాయలు 25 లక్షల వ్యాయామంతో త్వరలో శంకుస్థాపన
- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి పరిగి**

పరిగి పట్టణంలోని ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ పరిగి చైర్మన్గా కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డిని, పాలకవర్గ కమిటీ సభ్యులుగా ప్రమాణం చేసిన సభ్యులను ఎమ్మెల్యే అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వ్యవసాయ రంగం రైతు బాగోగులతో నేరుగా సంబంధమున్న అత్యంత కీలక రంగం ఆత్మ కమిటీ ద్వారా రైతులకు నూతన సాంకేతికత, శిక్షణలు, ఫార్మింగ్ మోడళ్లపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన



చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిపై ఉంది అని చెప్పారు. మీరు కమిటీ సభ్యులందరితో కలిసి రైతులకు అండగా నిలవాలి ప్రతి రైతు బాగుపడేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. రైతులకు వ్యవసాయ పరపతి సంఘాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని,వాటిని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు.పరిగి పట్టణంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ నూతన భవన నిర్మాణానికి రూ.25 లక్షల వ్యయంతో త్వరలో శంకుస్థాపన చేయనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈ భవనంతో రైతులకు వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం,శిక్షణల వంటి సేవలు మరింత సమర్ధవంతంగా అందించడమే లక్ష్యం అని అన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని రైతులకు 24వేల కోట్లతో భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్కు దక్కిందని పేర్కొన్నారు.



అంతేకాకుండా కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతాంగానికి తమ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలుచేసి ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్,డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, సురేఖ రెడ్డి ,నాగులపల్లి రామకృష్ణ,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, కొమిరే రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య,తౌరియా నాయక్, మహిపాల్, పెంటన్న, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండ

- భవిష్యత్తులో వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా పూర్తి భరోసా
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 30:**

రామగుండం నియోజకవర్గంకు చెందిన ఉద్యమకారుడు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు కీర్తిశేషులు అబ్బోజు రాంబాబు నాలుగో వర్ధంతి సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ (వీహెచ్ఆర్) వ్యవస్థాపకులు రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన అబ్బోజు రాంబాబు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తప్పకుండా భవిష్యత్తులో బాసటగా నిలుస్తుందని గడచిన మూడు



సంవత్సరాలుగా నా వంతుగా హైదరాబాదులోని బిట్స్ పిలానీలో, బీఎస్సీ చదువుతున్న వారి కుమారుడు శ్రీరామ్ చదువుకి అయ్యే ఖర్చు లో ప్రతి సంవత్సరం రూ.30 వేలను వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ (విహెచ్ఆర్) ద్వారా అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా రాంబాబు పిల్లలు , వారి చదువును మంచి మార్కులతో పూర్తి చేసి, ఉన్నతమైన ఉద్యోగంలో స్థిరపడాలని ఆశిస్తున్నానన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదల కోసం సమయాన్ని కేటాయిస్తూ,



ఎంతోమందికి సేవలను అందించిన వారి తండ్రి పేరు నిలబెట్టేలా మంచి ఉద్యోగంలో స్థిరపడాలనీ వారు తెలిపారు. రాంబాబు కుమారుడు, కుమార్తె మాట్లాడుతూ అడిగిన వెంటనే ఇంతటి గొప్ప సాయాన్ని అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ కి అలాగే ఎన్ని పనులు ఉన్నా కూడా స్వయంగా ఇంటికి వచ్చి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న హరీష్ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటామని తప్పకుండా వారికి మంచి పేరు తెచ్చేలా, మంచి ఉద్యోగంలో స్థిరపడతామని వారు తెలిపారు.

## ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయాలని కోరిన లోకేశ్

**కరపత్రం ప్రతినిధి అమరావతి,జూలై30**

జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ఏర్పాటు- చేయాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో నైపుణ్యం కలిగిన ఐటీ- వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఏపీలోని టాలెంట్ పూల్‌ను ఉపయోగించుకోవాలని కోరారు.అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్‌లో అజూర్ ఓపెన్ ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2026లో హ్యాకథాన్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సింగపూర్ పర్యటనలో ఉన్న లోకేశ్ నేతృత్వంలోని బృందం.. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను పరిశీలించారు.

# ఇష్టంతో చదువుకోవాలి.. కష్టపడి క్రీడల్లో ఎదగాలి




రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), జూలై 30:**

రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి క్యూ ఆర్ కోడ్ పుస్తకాల ప్రారంభ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. పాఠశాల విద్యలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల పఠనానికి మరింత ఉపయుక్తంగా చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ పర్యవేక్షణలో స్కాన్ అండ్ లెర్న్ అనే నినాదంతో ఈ క్యూఆర్ కోడ్ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చాయని తెలిపారు. ప్రతి పాఠ్యాంశానికి అనుగుణంగా ఈ కోడ్ స్కాన్ చేస్తే సంబంధిత ఆడియో, వీడియో, శిక్షణా పాఠాలు పొందవచ్చునని వివరించారు. సింగరేణి జీఎం లలిత్ కుమార్ గారు, ఏసీపీ రమేష్ కుమార్, పాఠశాల సిబ్బంది మరియు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి







- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ ఆధ్వర్యంలో
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట: జూలై 30**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రవీందర్, సంతోష్, భానుచందర్, యోహాన్, రాజేంద్రప్రసాద్, సమ్మయ్య, విజయ్ కుమార్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎన్జిఎస్ఓ కాలనీలో గలసాయిబాబా దేవాలయంలో చోరీ.




**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని ఎన్జీవో కాలనీలో సాయిబాబా దేవాలయంలో చోరీ జరిగింది. అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయం ప్రధాన ద్వారం ధ్వంసం చేసి లోనికి చొరబడ్డారు. హుండీ ధ్వంసం చేసిన దుండగులు హుండీలో ఉన్న సుమారు 20000 రూపాయల నగదు ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ లింగం విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# గొర్రెల మేకల కాపరుల మహాసభ విజయవంతం చేయాలి

- తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు
- చిగుర్ల శ్రీనివాస్ కురుమ



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్. 18వ వార్షిక అత్యవసర మహా సభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్. పక్కన గల ఇందిరా గార్డెన్ లో 18వ వార్షిక అత్యవసర మహాసభ 30/07/2025 గురువారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ జిల్లాలో పద్మనగర్ లో గల ఇందిరా భవన్ లో జరుగును ఇట్టి సమావేశానికి విచ్చేస్తున్న వారికి మధ్యాహ్నం భోజనాల సదుపాయం కూడా కలగజేశారు పర్సన్ ఇంచార్జ్ జిల్లా యూనియన్ కరీంనగర్ ఆధ్వర్యంలో జరుగుచున్నది కావున కురుమ. యాదవ. సోదరులు గ్రామాల గొర్రెల కాపరుల సహకార సంఘాల అధ్యక్షులు విచ్చేసి ఇట్టి మహాసభ విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం. జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉన్న గత పాలకవర్గం పదవి కాలం పూర్తయి ఆరు సంవత్సరాల పూర్తయింది కాని. నూతనంగా ఏర్పడ్డ 7 జిల్లాల వారిగా జిల్లాల వారీగా నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయుటకు అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలకు పంపిణీ కార్యక్రమం. రెండో విడత గొర్ల పంపిణీ జరగనే లేదు ఒకవేళ జరిగిన గాని అందులో చాలావరకు అవకతవకలు జరిగాయని అలాగే గత పాలకవర్గంలో ఎన్ సీడీసీ సబ్సిడీ రుణాలు చాలావరకు రికవరీలో జాప్యం జరుగుచున్నది అందుకు కారణం పాలకవర్గం లేకపోవడం గడువైపోయి ఆరు సంవత్సరాలు గడిచాయి అయినా కానీ రుణాలు రికవరీ చేయడంలో జాప్యం జరుగుచున్నది తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్. తెలిపారు. జిల్లా సహకార సంఘం ఎన్నికల జరిపి నూతన పాలకవర్గం ఏర్పాటు చేయుటకు. పలుమార్లు ఇట్టి విషయాన్ని జిల్లా ఇన్చార్జి అధికారులకు పలుమార్లు తెలియజేసి కరీంనగర్ జిల్లా గొర్రెల కాపరుల సహకార యూనియన్ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఇన్చార్జి అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. అలాగే షిప్ అండ్ గోట్ ఫెడరేషన్ అధికారులకు గత ప్రభుత్వం హయాంలో ఉన్న చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కి జిల్లా ఎలక్షన్లు జరిపి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని చాలాసార్లు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. కురుమ. యాదవ. సోదరులారా మన గొర్ల కాపరుల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల 7 జిల్లాలు జగిత్యాల. రాజన్న సిరిసిల్ల. పెద్దపెల్లి. జయశంకర్ భూపాల్ పల్లి సిద్దిపేట. హనుమకొండ జిల్లా లో గల కురుమ యాదవ గొర్రెల కాపర్ల సహకార సంఘాల నూతన అధ్యక్షులు మాజీ అధ్యక్షులు చొరవ తీసుకుని గొర్రెల కాపరులు సహకారం సంఘాల అభివృద్ధి కోసమై ప్రతి ఒక్కరు ఇట్టి18వ వార్షిక అత్యవసర మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. 7జిల్లాల వారీగా సంఘాన్ని విభజించి వాటాదనం విభజించి నూతనంగా జిల్లా వారిగా జిల్లా సహకార సంఘం యూనియన్ లిమిటెడ్ ఏర్పాటు చేయడం గురించి పలు రకాల తీర్మానాలు మరియు ఎజెండా ప్రకారం ఇతర అంశాలు ఉమ్మడి జిల్లా పర్సన్ ఇంచార్జ్ జిల్లా యూనియన్ అనుమతితో నిర్ణయించబడతాయి అని తెలిపారు. ఇట్టి సమావేశం కి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల కు. మరియు యాదవ గొర్రెలు మేకల కాపర్ల సహకార సంఘాల గ్రామ అధ్యక్షులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు

# జర్నలిస్టులకు యూనియన్ ఐడి కార్డులు పంపిణీ

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సెలింగ్ యూనియన్ లో నూతనగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులకు యూనియన్ ఐడి కార్డులను అందించడం జరిగిందని ఆ యూనియన్ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ తెలిపారు. యూనియన్ లో చేరి ఐడి కార్డులు అందుకున్న సంగారెడ్డి జిల్లా సూపర్ టీవీ రిపోర్టర్ శిరీష, మేడ్చల్ జిల్లా చార్మినార్ ఎక్స ప్రెస్ రిపోర్టర్ సంధ్య, మేడ్చల్ జిల్లా ఈవినింగ్ న్యూస్ రిపోర్టర్ కాజీలు మాట్లాడుతూ యూనియన్ బలోపేతం కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు.

# అందోలు నియోజకవర్గంలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటన







-ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

**కరపత్రం ప్రతినిధిసంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గంలో ఆగష్టు 1, 2 తేదీలలో జరిగే ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయటంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా క్షేత్ర స్థాయిలో ముందస్తు ఏర్పాట్లను కార్యకర్తలతో కలసి పరిశీలించారు. ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనలో భాగంగా చేపట్టనున్న పాదయాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను అలాగే జోగిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను పరిశీలించారు. మీనాక్షి నటరాజన్ పర్యటనలో ఆగష్టు 2న అందోల్ పట్టణంలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు, కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ముఖ్య నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యాక్షులు సంగమేశ్వర్ , ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు డాకూర్ మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు సత్యనారాయణ (చిట్టిబాబు), డాకూరి శివశంకర్, నాగరాజు, యువనాయకులు పృథ్వి రెడ్డి , వినయ్ గౌడ్, మైనారిటీ నాయకులు గోహార్ అలీ చోటు ఖాన్, అలీ అబ్బాస్, ఎండి కాజాతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి

- మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పూలబోకే అందించిన రమాదేవి.శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**



స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి లభించింది ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.పదోన్నతి పొందిన రమాదేవికు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్య కల్పించాలి

-డివిజన్ కలెక్టర్ కు వికలాంగుల వినతి పత్రం

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**



స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్య అవకాశం కల్పించాలని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డివిజన్ కలెక్టర్ ఉమా హారతి ఐఏఎస్ కు వికలాంగుల సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం మహేశ్వర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే పోచయ్య వైస్ ప్రెసిడెంట్ ఎస్ వెంకటేశం మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.